కొండగట్టులో టీటీడీ వంద గదుల కోసం తాను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, అక్కడి మంత్రులకు లేఖలు రాసారని, ఇన్నాళ్ల నిర్లక్ష్యానికి గురైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే గొప్ప దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. టీటీడీ ఇంజనీరింగ్, దేవస్థానం అధికారులతో గదులు, దీక్షావిర మణ మండప నిర్మాణంపై చర్చించిన అనంతరం మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్ర భుత్వం కొండగట్టును నిర్లక్ష్యం చేసిందని ఇక్కడ పర్యటించిన అప్పటి సీఎం రూ.600కోట్లతో అభివృద్ధి చేస్తామని ఆరు పైసలు కూడా ఇవ్వలేదవని విమర్శిం చారు. త్వరలోనే ఇక్కడ కొండగట్టు గిరిప్రదిక్షణ కార్యక్రమం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు రాంలింగా రెడ్డి, ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యం శంకర్, సంత ప్రకాష్‌రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, మ్యాక లక్ష్మణ్, నర్సింహరెడ్డి, మల్లేశంగౌడ్, కొలకాని మారుతీ, అజయ్ గౌడ్, బండి రవి, కమలాకర్‌రెడ్డి, కోల రాజేశంగౌడ్ తదితరులు ఉన్నారు.


అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మహిళ ఆత్మహత్యాయత్నం

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 5: వాగులోకి దూకి మహిళ ఆత్మహత్యకు యత్నించగా గమనించిన కానిస్టేబుల్ వెంటనే నీటిలో దూకి ఆమె కాపాడాడు. సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ చెందిన సిరిగిరి లక్ష్మీ (51)అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం ఉదయం మానేరు వాగులో దూకింది. అటువైపు నుంచి వస్తున్న డిస్టిక్ గార్డ్ కానిస్టేబుల్ దేవరాజు గమనించాడు. వెంటనే వాగులోకి దూకి మహిళను రక్షించాడు. నీటిలో నుంచి ఒడ్డుకు చేర్చాడు. అనంతరం ఆమెను సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపారు. మహిళను కాపాడిన కానిస్టేబుల్ దేవరాజును ఎస్పీ అఖిల్ మహాజన్, టౌన్ సీఐ కృష్ణ, ప్రజలు అభినందించారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య


శ్రీధర్(ఫైల్)

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 5: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ డబుల్ బెడ్‌రూం సముదాయం కేసీఆర్‌నగర్‌కు చెందిన సిరిమల్లె శ్రీధర్ (34) అనే యువకుడు కుటుంబ కలహాలతో శనివారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం.. పెద్దూర్ కేసీఆర్‌నగర్‌కు చెందిన శ్రీధర్‌కు పెళ్లి కాకపోవడం, ఆర్థిక ఇబ్బందులతోపాటు కొంతకాలంగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం ఇంట్లో జరిగిన గొడవతో మనస్తాపం చెందిన శ్రీధర్ క్షణికావేశంలో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కుటుంబం కుల బహిష్కరణ

- ఆరు నెలలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన

మల్లాపూర్, అక్టోబరు 5: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఆరు నెలలుగా కుల బహిష్కరణకు గురైన విషయం శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత కుటుంబ సభ్యుడు శ్రీనివాస్ స్థానియక విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు 25 ఏళ్ల క్రితం శ్రీనివాస్ తండ్రి చనిపోవడంతో పోస్టల్ శాఖలో తండ్రి చేస్తున్న ఉద్యోగం సోదరుడు, సోదరి ఒప్పందం మేరకు శ్రీనివాస్‌కు వచ్చింది. ఏడాది కాలంగా తన సోదరుడు ఉద్యోగ విషయంలో జోక్యం చేసుకుంటూ వాటా కోరుతూ కులస్థులను ఆశ్రయించాడు. ఆరు నెలల క్రితం కుల పెద్దలు జరిపిన పంచాయితీలో శ్రీనివాస్ తన అన్నకు డబ్బులు ముట్టజెప్పాలని తీర్మానం చేశారు. సోదరుడికి డబ్బులు ఇచ్చే స్థోమత లేదని కుల పెద్దల తీర్మానాన్ని శ్రీనివాస్ నిరాకరించాడు. కుల పెద్దలు చెప్పినట్లు వినకుంటే కుట సభ్యులతో మాట్లాడేది లేదని పెద్ద మనుషులు హుకుం జారీ చేశారు. అప్పటి నుంచి శ్రీనివాస్ కుటుంబాన్ని కుల సభ్యుల ఇళ్లలో జరిగే శుభ, అశుభ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదు. ఈ విషయమై బాధిత కుటుంబం కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.


రత్నాపూర్‌లో కుల బహిష్కరణకు గురైన కుటుంబం

రాజాపల్లిలో యువకుడి హత్య

- ఆస్తి కోసం కుటుంబ సభ్యులు కొట్టి చంపారని తేల్చిన పోలీసులు


రాజు(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, అక్టోబరు 5: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని రాజాపల్లి గ్రామంలో నోముల రాజు అనే యువకుడిని సొంత తల్లిదండ్రులు, సోదరుడు కలిసి హతమార్చారు. ఆస్తి కోసమే ఈ హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపల్లికి చెందిన నోముల ఎల్లయ్యకు ఇద్దరు కుమారులు రాజు, అంజి ఉన్నారు. పెద్ద కొడుకు నోముల రాజు(35) శుక్రవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శనివారం తల్లిదండ్రులు తమ కుమారుడు లేవడం లేదంటూ గ్రామస్థులకు చెప్పడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ శ్రీనివాస్‌జి, సీఐ తిరుమల్‌గౌడ్, ఎస్‌ఐ యూనస్‌లు మృతదేహాన్ని పరిశీలించారు. రాజు నుదిటిపై గాయాలు, మంచం చుట్టూ రక్తం మరకలు ఉన్నాయి. దీంతో పోలీసులు చుట్టూ పక్కల వారిని విచారించారు. రాజు మద్యం సేవించి వచ్చి తల్లిదండ్రులతో పాటు సోదరుడితో గొడవ పడుతుండేవాడని తెలిపారు. శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో తల్లిదండ్రులు, సోదరుడితో రాజు గొడవ పడినట్లు చెప్పారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మంచికట్ల కృపారాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రాజు తల్లిదండ్రులతో పాటు సోదరుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. రాజుకు వివాహం కాలేదు. తమ్ముడు అంజికి వివాహమై పిల్లలు ఉన్నారు. రాజును హతమార్చితే అతడి వాటా ఆస్తి తనకు దక్కుతుందని అంజి భావించాడు. గ్రామంలో రాజు కుటుంబానికి మూడున్నర ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ఆరు గుంటల ఇంటి స్థలం ఉంది. రాజు వాటా ఆస్తి కోసం తల్లిదండ్రులతో కలిసి అంజి హత్య చేశాడని పోలీసులు నిర్ధారించారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కోమటి శ్రీనివాస్


కోమటి శ్రీనివాస్

కరీంనగర్ టౌన్/గంగాధర, అక్టోబరు 5: గంగాధర మండలం ఉప్పరమల్యాల ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కోమటి శ్రీనివాస్‌ను పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గార్ల పాటి ఉమాకర్‌రెడ్డి, నియామక ఉత్త ర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా కోమటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమించిన పీఆర్టీయూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పర్వతి సత్యనారాయణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాతూరి రాజ్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర వహిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

జపాన్ సైన్స్ ప్రాజెక్టుకు నవోదయ విద్యార్థి


రిత్విక్‌రెడ్డి

చొప్పదండి, అక్టోబరు 5: జపాన్‌లో ఈ నెల 18 నుంచి 26 వరకు నిర్వహించే సకుర సైన్స్ ప్రాజెక్టుకు నవోదయ విద్యార్థి రిత్విక్‌రెడ్డి ఎంపికయ్యాడు. ఈ ప్రాజెక్టు కోసం దేశంలో 20 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అందులో నవోదయ విద్యాలయంలో 12వ తరగతి చదువుతున్న రిత్విక్‌రెడ్డి ఎంపికయ్యాడు. వారం రోజుల పాటు జపాన్‌లోని పలు విశ్వవిద్యాలయాలను, పరిజ్ఞాన పరిశోధన కేంద్రాలను సందర్శిస్తారు. కాగా రిత్విక్‌రెడ్డి ప్రాజెక్టుకు ఎంపిక కావడంపై శనివారం ప్రిన్సిపాల్ మంగ తాయారు తదితరులు అభినందించారు.

52మందిపై కేసు నమోదు

జమ్మికుంట రూరల్, అక్టోబరు 5: జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన 52మందిపై శనివారం పోలీసులులు కేసు నమోదు చేశారు. గత నెల 26న తనుగుల గ్రామ పరిధిలోని పరిమల కాలనీ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లను పోలీసులు పట్టుకొని, పలువురిపై కేసు నమోదు చేశారు. విలాసాగర్ గ్రామంలోని కొంత మంది తమ ట్రాక్టర్ల ద్వారా పరిమల కాలనీలో ఇసుక డంప్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వారందరిని పిలిచి విచారించగా, తామే అక్కడ ఇసుక డంప్ చేశామని ఒప్పుకున్నారు. దీంతో వారందరిపై ఒకే సారి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. 52మందిపై ఒకే సారి కేసు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మిగితా మానేరు పరివాహక ప్రాంతాల గ్రామాల్లోని ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిలో భయాందోళన నెలకొంది.

క్రీడాకారులకు అభినందన


అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల రన్నరప్ కప్‌ను అందుకుంటున్న బాలికల జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 5: రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని రన్నరప్‌గా నిలిచిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి వి జనార్దన్‌రావు, పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు అభినందించారు. నారాయణ్‌పేట్ జిల్లాలోని కోస్గి పాఠశాల మైదానంలో మూడు రోజులు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్లు రన్నరప్‌గా నిలిచాయి. ఈ జట్లకు కోచ్, మేనేజర్లుగా భాను, వి రాజ్‌కుమార్, కలిగేటి శ్రీనివాస్, రాకేష్, అబ్జర్వర్‌గా జి శ్రీనివాస్ వ్యవహరించారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో ఉమ్మడి జిల్లా జట్టుకు తృతీయ స్థానం

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 5: పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల రెజ్లింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకుంది. నారాయణపేట జిల్లా ధన్వాడలో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో కరీంనగర్ క్రీడాకారిణిలు రాణించి పలు పతకాలను సాధించారు. అండర్-14 విభాగంలో 39 కేజీల విభాగంలో టి కారుణ్య, 57 కేజీల విభాగం బి శ్రీక్ష రజత పతకాలు, 30 కేజీల్లో ఈ మధుప్రియ, 36 కేజీల్లో ఎం రచన కాంస్య పతకాలు సాధించారు. అండర్-17లో 69 కేజీల్లో కె శృతి రజతం, 57కేజీల్లో కె కీర్తన,61 కేజీల్లో ఎం అమూల్య, 73 కేజీల్లో టి శ్రీహర్షలు కాంస్య పతకాలు సాధించారు. అండర్-19 విభాగంలో 55 కేజీల్లో సంజన కాంస్య పతకాలు సాధించారు.

అండర్-19 క్రికెట్ చాంపియన్‌గా ఉమ్మడి జిల్లా జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 5: రాష్ట్ర స్థాయి అండర్-19 క్రికెట్ పోటీల చాంపియన్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు నిలిచింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్-19 క్రికెట్ పోటీలు శనివారం ముగిసాయి. శనివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు మహబూబ్‌నగర్ జిల్లా జట్టుతో తలపడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఉమ్మడి జిల్లా 49.5 ఓవర్లలో 241 పరుగులు చేసి అద్భుత విజయం సాధించి రాష్ట్ర చాంపియన్‌గా నిలిచింది. కరీంనగర్ జిల్లా జట్టులో ఇమ్రాన్ 50 పరుగులు రిత్విక్ 29 పరుగులు, విగ్నేష్ 53 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్‌గా, మ్యాన్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా కరీంనగర్ జిల్లా క్రీడాకారుడు విగ్నేష్ ఎంపి కయ్యాడని జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, జిల్లా జట్టు మేనేజర్ పి మనోహర్‌రావు తెలిపారు. రాష్ట్ర చాంపియన్‌గా నిలిచిన జిల్లా జట్టును కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగంరావు, ఎస్ మురళీధర్‌రావు, ఉపాధ్యక్షుడు కె మహేందర్‌గౌడ్, అజిత్‌కుమార్ విద్యాసాగర్‌రావు శ్రవణ్‌కుమార్ అభినందించారు.


చాంపియన్‌గా నిలిచిన ఉమ్మడి జిల్లా జట్టు

వైభవంగా దేవీ నవరాత్రోత్సవాలు

● చంద్రఘంటాదేవి రూపంలో అమ్మవారి దర్శనం ● హనుమత్ వాహనంపై స్వామి వారల ఊరేగింపు



వెల్గటూర్ మండలం పాషిగామలో విప్ పూజలు





ధర్మపురి, అక్టోబరు 5: ధర్మపురి లక్ష్మీ నృసింహస్వామి, అనుబంధ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రోత్సవాలు మూడో రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారలు మల్లె పూలు, బిల్వ పత్రి దండలు ధరించి, గులాబీ రంగు చీరలో చంద్రఘంటా దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామి వారల సేవను హనుమత్ వాహనంపై పుర వీధుల గుండా ఊరేగింపు జరిపారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ కుమార్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

మల్యాల: కొండగట్టు అంజన్న సన్నిధిలో జరుగుతున్న దుర్గాదేవి శరన్నవరా త్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి మూడవ రోజు శనివారం అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపం వద్ద నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హన్మాన్ సేవా సమితి సభ్యులు, వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోరుట్ల/ కోరుట్ల రూరల్ : పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శరన్నవ రాత్సోవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని అన్ని దేవాలయాలలో శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలలో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని కోటి నవదుర్గ, దుర్గాదేవి, త్రిశక్తి, సరస్వతి, దేవాలయాలలో అమ్మవారు చంద్రఘట వాహనం ద్వార దర్శనం ఇచ్చింది. అష్టలక్ష్మి, వెంకటేశ్వర స్వామి దేవాయాలలో స్వామి వారు గజవాహనంపై దర్శనం అందించంగా మహిళలు మంగళ హరతులతో స్వాగతం పలికారు.

రాయికల్: రాయికల్ పట్టణంలోని మార్కండేయనగర్‌లో శ్రీ నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, పూజలు నిర్వహించారు.

● మండలంలోని షైతాపూర్ గ్రామంలో శ్రీగిరి పర్వతంపై కొలువైన శ్రీ కనక దుర్గాదేవికి 108 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. అమ్మవారిని ఎంపీ డీవో చిరంజీవి, ఎంపీవో సుష్మాలు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

జగిత్యాల క్రైం: జగిత్యాల జిల్లా కేంద్రంలో దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాలు మూడవ రోజు కొనసాగాయి. వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారు భక్తులకు పలు రూపాల్లో దర్శనమిచ్చారు. సాయంత్రం సమయంలో భక్తులు విశేష పూజలతో పాటు కుంకుమ పూజలు నిర్వహించారు. నవదుర్గ పీఠా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలు దర్శించుకున్నారు.

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని పలు వార్డులలో దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. పట్టణంలోని పలు మండపలలో అ మ్మవారు శనివారం అన్నపూర్ణదేవి రూపంలో దర్శనమిచ్చారు. పట్టణంలోని మున్నూరు కాపు సంఘం, యువజన సంఘల సమ్మైఖ్య ఆధ్వర్యంలో అమ్మవారి వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, గౌతం, ఆనంద్ పాల్గొన్నారు.

గొల్లపల్లి : గొల్లపల్లి మండలంలో దుర్గా శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు దుర్గాదేవి శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. దసరా నవరాత్రోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని వేంపేట గ్రామంలోని దేవి మండపంలో మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వెల్గటూరు: మండలంలోని పాషిగామ గ్రామంలో నెలకొల్పిన భవాని మాతను శనివారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దర్శిం చుకున్నారు. నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మురళి బొప్ప తిరుపతి, మాజీ ఎంపీటీసీలు రంగు తిరుపతి, మంజుల, భవాని మాత భక్తులు పాల్గొన్నారు.



కోరుట్లలో గజ వాహనంపై స్వామివారి దర్శనం

మండల పరిషత్ కార్యాలయంలో పాము



పట్టుబడిన పాము

మల్యాల, అక్టోబరు 5: మల్యాలలోని మండల పరిషత్ కార్యాయలంలో శనివారం పాము ప్రత్యక్షమైంది. కార్యాలయంలోని మరుగుదొడ్డ గదితో పాము ఓ మూలన ఉండడాన్ని సిబ్బంది గమనించారు. దీంతో స్థానికంగా పాములు పట్టే వ్యక్తిని రప్పించి దాన్ని పట్టుకున్నారు. కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా ఉండడంతో పాములు తరచూ సంచరిస్తున్నట్లు కార్యాలయం సిబ్బంది తెలిపారు

అంజన్నను దర్శించుకున్న న్యాయాధికారి

మల్యాల, అక్టోబరు 5: జిల్లా సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ శనివారం కొండగట్టు ఆంజనే యస్వామి ని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయాధి కారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్ శాలువతో సత్కరించారు. ఏఎస్సై శ్రీనివాస్ ఆలయ సిబ్బంది న్యాయాదికారి వెంట ఉన్నారు

రైతు డిక్లరేషన్ అమలు చేయాలి

మల్లాపూర్, అక్టోబరు, 5 : రైతులంతా సంఘటితంగా పార్టీలకు అతీతంగా సమస్యలను పరిష్కరించుకుందామని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు అన్నారు. ఛలో కామారెడ్డి కార్యక్రమానికి శనివారం మల్లాపూర్ నుంచి రైతులు తరలి వెళ్లారు. వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని రైతులు నినాదాలు జరిపారు.

దీక్షను విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 5: ఈ నెల 9న మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ సంఘల జేఏసీ నాయకులు పుప్పాల లింబాద్రి కోరారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బీసీ జేఏసీ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీసీల కులగణన చేపట్టి స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్షను చేపట్టనున్నట్లు తెలిపారు. బీసీ జేఏసీ సంఘల నాయకులు సత్యనారాయణ, పురుషోత్తం, రమేష్, వంశీ, పాల్గొన్నారు.

సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

మెట్‌పల్లి రూరల్, అక్టోబరు, 5 : గ్రామాల్లోని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని శనివారం మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు సూచించారు. దసరా నవరాత్రోత్సవంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే శావ కార్యక్రమాన్ని దళితులను దూరం చేస్తున్నారని మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని వీడీసీపై దళితులు ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామంలోని ఇరువర్గాలను పిలిచి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

యువకులకు సన్మానం

పెగడపల్లి, అక్టోబరు 5 : ఇటీవల ప్రభుత్వ ప్రకటించిన డీఎస్సీ పలితాలలో ఉద్యోగాలు సాధించిన ఇరువురు యువకులను శనివారం పెగడపల్లి ఎస్‌ఐ రవికిరణ్ సన్మానించారు. లింగాపూర్ గ్రామానికి తడగొండ నరేష్, రాజారాంపల్లి గ్రామానికి చెందిన నగావత్ స్వప్నలు ఉద్యోగాలు సాధించారు. ఈ మేరకు వారివురిని స్టేషన్‌కు పిలిచి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పిసిలు సంపత్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

మెట్‌పల్లి టౌన్, అక్టోబరు 5: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కాలేజ్‌లో శనివారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సీ, ముత్తూట్ కంపెనిల ప్రతినిధులు నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉద్యోగ మేళాకు మొత్తం 72 మంది నిరుద్యోగుల హాజరుకాగ 18 మంది సెలెక్ట్ అయినట్లు కాలేజ్ కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగారావు



మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగారావు

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 5: ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వైద్యులు హరీష్ నర్సింగరావు దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమ స్యలను వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాలా వెంకట్‌రెడ్డి, దూదిగం గంగాధర్, బాస శ్రావణ్, రాజేష్, గణేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

బీర్‌పూర్, అక్టోబర్ 5: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బీర్‌పూర్ మండల కేంద్రంలోని దుర్గదేవి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్‌రావ్, మండలంలోని మాజీ సర్పంచ్‌లు పర్వతం రమేష్, మహిపాల్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

సారంగాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధే ల క్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టరు సంజయ్ కుమార్ అన్నారు. శని వారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో 14 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతినడం తో వాటి మరమ్మతులకు రూ, 20 లక్షల నిధుల మంజూరు అయినట్లు తెలి పారు. అంతక ముందు నగునూర్ గ్రామంలో డాక్టరు బాబా సాహెబ్ అంబే ద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

శుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలి

ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రమేష్

పెగడపల్లి, అక్టోబరు 5: గ్రామాలలో తాగునీటి సరఫరాలో అవరోధాలు కలుగకుండా శుభ్రమైన తాగు నీటిని సరఫరా చేయాలని జిల్లా గ్రామీణ నీటిపారుదల శాఖ ఈఈ రమేష్ పేర్కొన్నారు. శనివారం పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా తాగునీటి సరఫరాలో ఏర్పడే సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రతి గ్రామం నుంచి ఒకరు లేదా ఇద్దరికి శిక్షణ నివ్వడానికి ఎంపిక చేసి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఈ రమేష్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు నాలుగు అంశాలపై శిక్షణనివ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఏఈఈ లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు.

ఘనంగా తెప్పోత్సవం

రాయికల్, అక్టోబరు 5: మండలంలోని బోర్నపెల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద శనివారం తెప్పోత్సవం నిర్వహించారు. అమ్మవారిని స్థానిక గోదావరి నది వరకు మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

ధర్మపురి, అక్టోబరు 5: ధర్మపురి పట్టణంలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమ పార్టీలు పని చేస్తున్న సమయంలో వారికి అండగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడితే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని భావించిన మహానీయుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్య క్షులు కస్తూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

రాయికల్: మాజీ కేంద్ర మంత్రి, స్వర్గీయ జి.వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను రాయికల్ మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, మేనేజర్ వెంకటి, జేఏవో శివకుమార్, పాల్గొన్నారు.

పెగడపల్లి : మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో మహేందర్‌లు ఉద్యోగులతో కలసి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

కోరుట్ల: పట్టణంలోని జువ్వాడి భవనంలో మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లను అర్పించారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, లక్ష్మినారాయణ, దివాకర్, దశరథం, నర్సయ్య, ఎండి రిజ్వాన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



ధర్మపురిలో వెంకటస్వామి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

గొల్లపల్లి : గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. 'కాకా' చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఫైజొద్దీన్, డైరెక్టర్లు చాడ సత్తయ్య, లక్ష్మణ్‌రావు, తిరుపతి, జలేందర్, డీవో సురేందర్, పాల్గొన్నారు.

వెల్గటూర్ : ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచిన మహనీయుడు కాకా గడ్డం వెంకట స్వామి అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలో వెంకట స్వామి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాకా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి, నాయకులు జితేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, మెరుగు మురళి, బందెల ఉదయ్ పాల్గొన్నారు.

శరన్నవరాత్రోత్సవాలకు ఆహ్వానం

పెగడపల్లి, అక్టోబరు 5 : దుర్గా శరన్నవరాత్రో త్సవాలలో భాగంగా మండలంలోని రాములపల్లిలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు రావాలని కోరుతూ ఆ గ్రామస్థులు శనివారం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, నాయకులు సత్తయ్య, రాజ్‌కుమార్, జలపతి, శ్రీనివాస్, మారుతి, రమేష్, ఉమారాణి పాల్గొన్నారు.

టపాసుల దుకాణాలకు అనుమతి తీసుకోవాలి

కోరుట్ల రూరల్, అక్టోబరు 5 : కోరుట్ల పట్టణంతో పాటు మండలంలో అనుమతి లేకుండా టపాసుల దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కిషన్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తహసీల్దార్ కిషన్ మాట్లాడారు.

మున్సిపల్, ఫైర్, పోలీసు, రెవెన్యూ సంబంధిత అధికారుల నుంచి తగు ప్రమాణం ప్రకారం అనుమతిని పొంది నిర్దేశించిన ప్రదేశాలలో టపాసుల విక్రయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీటికి విరుద్దంగా వ్యవహరించిన వారిపై, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిషన్ తెలిపారు.

వివాదాస్పద భూమిపై అధికారుల సర్వే

తిమ్మాపూర్ గన్నెగుట్ట వద్ద సరిహద్దులు పరిశీలించిన డీఎఫ్‌వో

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 5: మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని వివాదాస్పద భూమి గన్నెగుట్ట వద్ద శనివారం అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిమ్మల రాజగంగు, నిమ్మల మల్లేష్, వెలిచెల పెద్ద గంగు, గంగులకు సంబంధించిన 5 ఎకరాల భూమిపై అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించారు. నలుగురికి గన్నెగుట్ట ప్రాంతంలో పట్టాభూమి ఉండగా అది ఫారెస్ట్‌కు సంబంధించిన భూమి అంటు గతంలో అటవీ శాఖ అధికారులు కంచె కొట్టారు. దింతో బాధిత రైతులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ జాయింట్ సర్వే నిర్వహించాలని ఇరు శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో శనివారం డీఎఫ్‌వో రవి ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస్ వివాదాస్పద భూమిలో జాయింట్ సర్వే నిర్వహించారు.

గన్నెగుట్ట వద్ద ఇరు ప్రాంతంలో హద్దులను పరిశీలించారు. మరోమారు సర్వే నిర్వహించిన తర్వాత పూర్తి నివేదికను ఉన్న తాధికారులకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎఫ్ఆర్‌వో పద్మారావు, తహసీల్దార్ జి.ప్రసాద్, సెక్షన్ అధికారి చైతన్య సుధా, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఇంటర్మీడియెట్ జిల్లా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు

కొడిమ్యాల, అక్టోబరు 5: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని ఇంటర్మీడియెట్ జిల్లా విద్యాధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వేణు, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ తిరుపతి, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరా లను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కట్కుం రవి, కరస్పాండెంట్ నారాయణ, ప్రిన్సిపాల్ తిరుపతి, డైరెక్టర్‌లు రమేష్ రెడ్డి, శివ ప్రసాద్, రాజకిరణ్, వినోద్, నరేష్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. శనివారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బంది సత్యనారాయణ ఆధ్వర్యంలో బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతు సంబరాలు నిర్వహించారు. అధ్యాపక బృం దం శ్రీనివాస్, రాజేష్, రాజేందర్, పాల్గొన్నారు.



బతుకమ్మలతో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి



కోరుట్లలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు ఉపన్యాసకులు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో బతుకమ్మ ఉత్సవాలు నాలగవ రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. రాత్రి వేళలో బతుకమ్మలను కోనేరు, గోదావరిలో నిమజ్జనం చేశారు.

కోరుట్ల : పట్టణంలోని వివిధ జూనియర్, డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆరుణోదయ డిగ్రీ, మాస్ట్రో, శ్రీచైతన్య జూనియర్ కళాశాల కరస్పాడెంట్స్ పోతని ప్రవీణ్ కుమార్, ఆకుల రాజేష్‌ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు రకాల పూ లతో పేర్చిన బతుకమ్మలను ఉంచి పాటలు పాడి ఆడారు. ప్రిన్సిపల్స్ కొప్పుల శ్వేత, నవీన్ కుమార్, ఉపాన్యాసకులు పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుక్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థిను లు కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ, బోధన, విద్యారులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు అంగరంగా వైభవంగా జరిగాయి. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.